# హాట్స్ అప్ టూ అప్పలస్వామి

– బాబ్జి

మార్చి పదిహేను సాయంత్రం నాలుగు గంటలవుతూంది. ఎండ తీవ్రత కొద్దిగా తగ్గింది. బద్దకంగా లేచి టీ పెడదామనుకుంటున్నాను. అంతలో ఫోను.

"హల్లో" అన్నాను రిసీవర్ ఎత్తి

'నేనోయి. బేబీ, సుధా వచ్చారా?' ఆయన

"స్కూల్ నుంచి ఇంకా రాలేదు"

"సరె. నువ్వేం చేస్తున్నావు?"

"ఏంటి విశేషం. రాత్రి భోజనానికి రారా?" నవ్వాను

"జోకులాపు. నీకో గుడ్ న్యూస్"

"ఏమిటి? పువ్వులు తెస్తున్నారా?"

"జోకులాపి నోరు ముయ్యి"

"ఫోనులోనా?"

" నీ సెన్సాఫ్‌హ్యూమర్‌కి మెచ్చాను. అందుకే గుడ్‌న్యూస్"

"ఏమిటి? చీరా?"

"అబ్బ. ఎంత సేపూ చీరలు, పూల గోలేనా! నీ ఆడ బుద్ధిపోనివ్వుకున్నావు గాదు"

"అంత ఊరించకపోతే చెప్పొచ్చు గదా?" నీ ఫ్రెండ్ వచ్చింది." "నా ఫ్రెండా" "అదే సరళాదేవి".. నేను మాట్లాడలేకపోయాను. "గుర్తులేదా? నీతో చదువుకుంది. కొన్నాళ్ళు మా ఆఫీసులో స్టెనోగా పనిచేసింది. మరచిపోయారా?"

ఒక్కసారి నా హృదయం ఆనందంతో గంతులు వేసింది. నా చిన్ననాటి నెచ్చలి. హృదయానికి హృదయం బాధ్యతలింకా నెత్తికెక్కని యవ్వనపు రోజులు మరచిపోతానా? మా స్కూలు రోజులు, మా ఆటలూ, పాటలూ, మా కలలు–కలహాలు ఎన్ని జన్మలకయినా మర్చిపోగలనా? "ఏమిటి మాట్లాడవే?" అవతల నుంచాయన గట్టిగా అంటున్నారు. "ఆ ఏమీ లేదు చెప్పండి" అన్నాను ఈ లోకంలోకి వచ్చి. "ఏమిటి చెప్పేది. నువ్వే చెప్ప. గుర్తొచ్చిందా?" "ఆ – ఆ" "రక్షించావు. ఆవిడిప్పుడు సామాన్యురాలు గాదు. ఎం.ఎల్.ఏ. అంతేగాదు మంత్రిగారి చాలా దగ్గర మనిషి. సరే. నేను పావు గంటలో వస్తున్నాను. నువ్వు ఎక్కడికీ వెళ్ళకు."

"అదేం?" చీకటి పడితేగాని ఇంటి ముఖం చూడని ఆయన మాటలు చిత్రంగా తోచాయి. "నేను వచ్చాక చెబుతాను. నువ్వు ట్రిమ్ముగా తయారయి వుండు" "కొంప తీసి సినిమాగ్గాని తీసుకు వెళ్తారా" నవ్వాను. "షటప్" "థాంక్స్" రిసీవర్ క్రెడిల్ మీద పెట్టాను. పిల్లలు రావడంతో వాళ్లకు టిఫిన పెట్టి స్నానానికి బాత్ రూముకి వెళ్ళిపోయాను. నా పెళ్ళయ్యాక కూడా వారానికి రెండు సార్లయినా మా ఇంటికి వచ్చేది సరళ. ఆయన ఇంటి దగ్గరుంటే మాత్రం సిగ్గుతో తొలగిపోయేది. ఆయన మరీ దగ్గర కావడంతో పారిపోయి నట్టే వెళ్ళిపోయేది. ఇలా వుండగా ఓ రోజు విచిత్రమయిన వార్త చెప్పారాయన. "సరళ మా ఆఫీసులో స్టెనోగా చేరింది" అని. "పోనీలెండి. వాళ్ళు మరీ దరిద్రమనుభవిస్తున్నారు. అదయినా నాలుగు రాళ్ళు సంపాదిస్తే ఆ ఇల్లో దార్లో పడుతుంది" అన్నారు. "అది కాదోయ్. శోభనాద్రి వాళ్ళ బామ్మర్ది రెండు వేలిస్తానంటే కాదనీ ఈ అమ్మాయికి ఆ ఉద్యోగం ఇవ్వడంలో ఏదో విశేషం ఉందనీ చెప్పకుంటున్నారు ఆఫీసులో"

"మీరు మరీను. లోకులు కాకులు" అని ఆయన మాట కొట్టేశాను. అది మామూలుగా ఆదివారాలు వస్తూపోతుండేది. ఏమయిందో ఏమో ఒక రోజు ఆయన "ఆ అమ్మాయి మన ఇంటికి రావడానికి వీల్లేదు" అన్నారు. "ఏమిటీ?" అన్నాను విస్తుపోయి. అంతేకాదు."ఆ అమ్మాయి ఎక్కడయినా కనిపించినా నువ్వు మాట్లాడటానికి వీల్లేదు" అన్నారు. "ఏం?" అన్నాను సీరియస్‌గా. "ఆ అమ్మాయి పూర్తిగా చెడిపోయింది" "నేను నమ్మను. అది అలాంటిది కాదు." "నీకు తెలియదు నేను కళ్ళారా చూశాను."

ఏమయిందో ఏమో అదీ రావడం మానేసింది. ఒకటీ రెండుసార్లు బజార్లో కనపడ్డా నన్ను చూడనట్టు తప్పించుకు పోయింది. స్కూటర్ ఆగటంతో పాటు ఆయన దూసుకు లోపలికొచ్చారు. "గుడ్! అలా ఉండాలి ఆడదంటే" అన్నారు, నా చేతిలో పూలందుకొని తల్లో తురుముతూ. "ఏమిటంత హుషారుగా ఉన్నారు?" "సరేగానీ నువ్వు త్వరగా బయలుదేరు." "ఎక్కడికి?" "అడిగావూ! అపశకున పక్షి. ఇందాక ఫోన్‌చేసి చెప్పాగా మీ ఫ్రెండొచ్చిందని." "అయితే!" "అయితే ఏమిటి? వెర్రి ముఖమా? వెళ్ళి పలకరించొద్దూ?" "అదేమిటండీ, మీరు మరీనూ దానికంత అభిమానం వుంటే అదే వస్తుంది." "పిచ్చి ముండా! ఆవిడింకా నీ పాత ఫ్రెండేననుకుంటున్నావా? ఆవిడని కలుసుకుంటానికి ఎంతమంది కాచుకొని కూచుంటారో తెలుసునా?" "అయితే పోనీండి. అంత మనం గుర్తుండని దాన్ని మనం మాత్రం వెళ్ళి పలకరించడమెందుకు?" "ఓసి పిచ్చి మొద్దూ! నీకెలా చెప్పాలో నాకు తెలియడం లేదు. ఆవిడ గారిమీద మనకి ప్రేమాభిమానాలు పొంగిపోయి వెళ్ళుతున్నా మనుకున్నావా?" "మరి?" "మన అవసరం మీద మనం వెళుతున్నాం." "అంటే?"

ఆయన ఒక్క నిమిషం మౌనంగా వుండి సీరియస్‌గా చెప్పసాగారు. "ఔను సుశీ, నీకు వివరంగా చెప్పాలి. లేకపోతే అక్కడ కెళ్ళాక పిచ్చి మొఖమేసుకు చూస్తావు!" "మీరు చెప్పేది నాకు అర్థం కావడం లేదు." "అవును. అందుకే వివరంగా చెబుతున్నాను. మన స్కూటరూ, ఫోనూ, ఫ్రిజ్జూ వగైరాలు చూసి మనల్ని హైలెవెల్లో ఊహించుకుంటారు జనం. కానీ మన మేమిటో మనం గుర్తుంచుకోవాలి. నేను సామాన్య ఎల్డీసి నుంచి యూడీసీ కావడానికి పదేళ్ళు పట్టింది. ఆఫీసరు గావడం వందేళ్ళు పట్టేట్టు వుంది. యూనియన్ లీడర్ని కావడాన ఫోనూ, స్కూటరూ మేనేజ్ చెయ్యగలుగుతున్నాను. దర్జాగా ఉంటున్నాం. జనం నేను యూనియన్ సొమ్ము మేస్తున్నానని కనిపెట్టారు. అదీ చెయ్యి జారిపోయేలా వుంది. కనుక మనం ముందు జాగత్తపడాలి. ఈ అవకాశాన్ని అంటే సరళ రిక్మండేషన్‌తో ఉపయోగించు కుంటే నేను ఆఫీసర్ను కావచ్చు. మనం ఇప్పటికన్నా దర్జాగా బ్రతకొచ్చు. మన పిల్లల భవిష్యత్తుకి బాగా వెనకేసుకోవచ్చు." "వద్దండీ, దాన్ని అడిగితే లోకువగా వుండదూ?" "అలా అనుకుంటే మన పిల్లలకి సరైన చదువూ చెప్పించలేం. సరైన తిండీ పెట్టలేం. సరైన బట్టా కట్టలేం. ఉట్టి బికారి సన్నాసులమయిపోతాం. చూడు. ఎదురింటి అప్పలస్వామిని చూశావు గదా! అచ్చంగా అలాగే అయిపోతుంది మన బ్రతుకున్నూ" ఒక్కసారి ఒళ్ళు జలదరించింది నాకు. భయంతో బిగిసి పోయాను. ఎదురింటి అప్పలస్వామి ఎల్డీసీ. అయిదుగురు ఆడపిల్లలు. పిల్లల పెళ్ళిళ్లకని జీతంలో సగం జాగర్త చేస్తారు. ఉండేది కమ్మలిల్లు. అందరికీ చింకి బట్టలు. చారూగంజే పరమాన్నం వాళ్ళకి. తల్లికి టీబి. పిల్లలకి ఎప్పుడూ జ్వరాలు. నరకమే ఇంట్లో కాపురం చేస్తూంది. ఒక్కసారి వణికి "సరే మీ ఇష్టం" అన్నాను. "గుడ్" అని హుషారుగా ఈల వేసి స్కూటర్ స్టార్ట్ చేశారు. "అప్పుడు నే చెప్తే వినలేదు గానీ ఆవిడ పూర్తిగా చెడిపోయిందని. ఇప్పుడు నువ్వు చూస్తే తప్పకుండా నమ్ముతావు" అన్నారాయన స్కూటర్ రోడ్డు మీదకొచ్చాక. నేను మాట్లాడలేదు. "అయినా లక్కీ ఫెలోలే. నిజానికి లక్కీయే గాదనుకో. ఆ చాకచక్యం. అవకాశాల్ని ఉపయోగించుకొనే చొరవ. అసలు ఉద్యోగంలో చేరడంతోనే మనిషిలో మంచి షైన్ వచ్చింది. ఆపై కాకినాడ ట్రాన్స్‌ఫర్ కావడంతో మరీ పెరిగి పోయింది. అసలెలా ట్రాన్స్ఫరయిందో తెలుసా?




మా ఆఫీసరు ఈవిడంటే పడిచచ్చేవాడు. ఏం మాయ చేసిందో ఏమో చచ్చేదాక ఈమెను వదలలేదాయన. ఆస్తి మొత్తం హరించుకు పోయిందట. ఆయన పిల్లలకీవిడే ఎక్కడో ఉద్యోగాలేయించిందంట. శోభనాద్రి చెప్పాడు. వాడు మూడేళ్ళక్కడ పనిచేశాడు గదా. వీడు అక్కడుండగానే రెడ్డిగార్ని పట్టిందట ఈవిడ. ఈమెను చేరదీసిన వేళా విశేషమో ఏమో ఆయన మినిష్టరు గావడంతో ఈవిడ దశ తిరిగి పోయింది. అసలు ఈవిడ వల్లనే ముఖ్యమంత్రులు ఎంతమంది మారినా ఆయన పదవికి ఢోకా రాలేదంటున్నారు శోభనాద్రి. అంతే గాదు. ఈమె ప్రతిభ ఢిల్లీ దాటి అంతర్జాతీయ స్థాయిలో నడుస్తుందంటారు వారు. మొత్తానికి భలే ఆశ్చర్యమేస్తుందిలే. మొగాడ్ని చూస్తే సిగ్గుపడి తప్పుకు పోయే మనిషి ఎంత మారి పోయిందా అని!"

ఆయన మాటల్లో ఎప్పుడు రెస్ట్ హవుస్‌కు వచ్చామో గుర్తించనే లేదు. గేటు దగ్గర గుర్కా అటకాయించబోయాడు. "అమ్మగారి కోసం వచ్చాం. ఈ అమ్మగారు, ఆ అమ్మగారు చిన్నప్పుడు క్లాస్‌మేట్స్" అన్నారాయన పది నోటు వాడి చేతులో పెడుతూ. ఎదుట హాల్లో పియ్యే అనుకుంటా ఆయన్ని గుర్తు పట్టి విష్‌చేశారు. నన్ను గుమ్మం దగ్గర వదలి లోపలకి వెళ్ళమన్నారు. "మీరు రారా?" అన్నారాయనతో జంకుతూ. 'ఫర్వాలేదు. నువ్వెళ్ళు. నేనుంటే మీరు ఫ్రీగా మాట్లాడుకోవడం కుదర్దు" అన్నారాయన నవ్వి. పియ్యే నవ్వాడు.

మెల్లగా తలుపు తోసి లోన అడుగు పెట్టాను. ఏసీయేమో ఒక్కసారి వళ్ళంతా బిగ తీసుకుపోయినట్టయింది. కాళ్ళలో సన్నగా వణుకు ప్రారంభమయింది. ఎదుటి మనిషిని చూసి నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. బాబ్డ్ హెయిర్. స్లీవ్‌లెస్ బ్లౌజు. హిందీ సినీ తారల్ని గుర్తు తెచ్చే చీరకట్టు. ఏదో ఫారిన్ మాగ్జైన్ చూస్తోంది. నన్ను గమనించలేదు. ఒక్కో క్షణం కాలం స్తంభించి పోయినట్టు ఒకో గంటలా గడుస్తుంది. ఇక తప్పదన్నట్టు దగ్గాను చిన్నగా. ఒకసారి తల ఎత్తి చూసింది. ఆ పెద్ద కళ్ళద్దాల వెనకాల కళ్ళు నన్ను గుర్తించినట్టు లేదు.

చిన్నగా నవ్వుదామనుకున్నాను. గాని ఎందుకోమరీ బిగిసి పోయాను.

"ఎవరు?" అన్నట్టుగా చూసింది. "నేను... నేను" నా మాటలు తడబడ సాగాయి. "ఏం కావాలి" అంది. "నేను... నేను సుశీలను" ఎలాగయితే అనేయగలిగాను. కాని ఆవిడ నన్ను గుర్తు పట్టినట్టు లేదు." నేను. మీ స్నేహితు... కాదు నేను – మీరు ఊహూ మీరు నేను కలిసి చదువుకున్నాం." అమ్మయ్య – ఎలాగయితే అనేయగలిగాను.

"అయితే?"

"ఆ – ఏం లేదు. మిమ్మల్ని చూద్దామని వచ్చాను" "చూశారుగా. ఇక వెళ్ళండి." ఆవిడ మొఖం మాగ్జైన్‌లోకి దిగి పోయింది. చెప్పొద్దూ, నాకు చెడ్డ అవమానం వేసింది. ఆయన మాట విని రావడం పొరపాటయి పోయింది. పౌరుషంతో గుడ్లల్లో నీరు బిగపట్టుకుని చట్టుక్కున వెనక్కి తిరిగాను. "యూ డర్టీ రోగ్" మాగ్జైన్ వచ్చి నా వీపుకు టప్పున తగిలింది. "అడుగు ముందుకు వేసావా చంపేస్తాను" అంది బిగ్గరగా నవ్వి. నేను బెరుగ్గా వెనక్కి తిరిగాను. "ఇలా రా!" మెల్లగా వెనక్కి ఆవిడ కూర్చున్న సోఫా దగ్గరగా వెళ్లాను. స్ప్రింగ్‌లా పైకి లేచి నా జడ పట్టుకుని వంచి మూడు గుద్దులు గుద్దింది. "నేను నీకు 'అండీ'యా, 'మీరా'! ముండ కానా!" అంది నా జుట్టు పట్టుకొని గుంజుతూ. ఆనందంలో దాని చేతిలోంచి జుట్టు విడిపించుకోవడం కష్టమైపోయింది. "ఏదీ మీ ఆయన?" అంది నన్ను సోఫాలో కుదేసి. "బయటున్నారు" అన్నాను మెల్లిగా. "అక్కడే ఉండనీ. ఆ సణుగుడు బేరం మనిద్దరి మధ్యా ఎందుకు" అంది. నేను నవ్వాను. "అబ్బ పాత విషయాలు గుర్తుకొచ్చాయా" అంది అదీ నాతో కలసి నవ్వుతూ. "ఎలా ఉన్నావ్? ఏంటీ కథ" అంది నా వీపు నిమురుతూ. "ఇద్దరు పిల్లలు" అన్నాను తృప్తిగా. "పిల్లల్ని తీసుకు రావలసింది. పోన్లే మళ్ళీ ఎప్పుడయినా చూస్తాను. మీ ఆయన పని బాగానే వున్నట్టుందే. స్కూటరదీ మెయింటెన్ చేస్తున్నారు" అంది నవ్వి. నా సొద అప్పుడే మొదలు పెట్టడం ఎందుకని "నువ్వెలా వున్నావు" అన్నాను ఆప్యాయతను వ్యక్తం చేస్తూ. "ఎలా ఉన్నానో చెప్పు?" అంది నవ్వి. "మహారాణీలా" అన్నాను. "ఏ మహారాణీలా మొగుడు చచ్చిన మహారాణీలానా. మొగుడొదిలేసిన మహారాణీలానా" అంది నవ్వి. "ఏమిటే ఆ మాటలు" అన్నాను నవ్వి. "అవునే. చిన్నవుడు మనం ఆడుకునేటవుడు నేను మహారాణినంట అనేదాన్ని నేను. 'మొగుడు చచ్చిన మహారాణీవా? మొగుడొదిలేసిన మహారాణీవా!' అని ఆటలు పట్టించేదానివి నువ్వు. గుర్తుందా?" "ఏవో చిన్నప్పటి పిచ్చి మాటలు పట్టించుకుంటే ఎలా?" అన్నాను. "లేదే – ఇప్పుడు నా పరిస్థితి చూసుకుంటే అదే ప్రశ్న వేసుకోవాలనిపిస్తుంది" అంది. దాని ముఖంలో విషాద రేఖలు పాకి రావడం, కనిపిస్తూనే వుంది. "పోనీ. ఎలాగయితేనేం గొప్పదానివయ్యావు. అది చాలదా?" అన్నాను అనునయంగా. "ఛీ! ఏం గొప్పే ఇది? నాదీ ఓ గొప్ప తనమేనా?" కాదే. నీకు తెలుసో లేదో నేను ఎప్పుడూ నన్ను నీతో బేరీజు వేసుకుంటాను. నేనివేళ లక్షల రూపాయల కధిపతిని కావచ్చు. అధికారం నా కనుసన్నలలో మెలగవచ్చు. కాని ఆడదానిగా చూసుకుంటే మాత్రం నేను నీతో ఏ మాత్రం పోలను. నేను చాలా హీనంగా జీవిస్తున్నాను. నీ కోసమే జీవించే నీ భర్త ప్రేమలో తాదాత్మ్యం. ఇద్దరి పిల్లల తల్లిగా నేను స్త్రీనని చెప్పకోదగ గర్వం నీకున్నాయి. మరి నేను? నాకేమున్నాయి. నో!. ఏమీ లేదు. ఎండమావుల వెంట పరుగెడుతున్నాను. ఈ పోటీ ప్రపంచంలో నాది కాని లోకాల్లోకి పరుగుపెడుతున్నాను. ఈ అద్దె బ్రతుకులో నా చేతికందేది మిథ్యాబింబం.

"ఏమిటండీ టపాసులు తెమ్మంటే 'ఆంధ్ర జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక' తెచ్చారు" విసుక్కుంది విశాలి భర్తమీద.

"టపాసుల రేట్లన్నీ తారాజువ్వలా ఆకాశంలో వుంటే, ఇదొక్కటే భూచక్రంలా భూమ్మీదుంది- అందుకే దీన్ని తెచ్చా" నంటూ వివరించి చెప్పాడా భర్త మహాశయుడు.

—శర్మ సిహెచ్.


మా విద్యార్థినీవిద్యార్థులకు, తల్లిదండ్రులకు,

మిత్రులకు, శ్రేయోభిలాషులకు

హిందూ స్కూల్ నరసరావు పేటవారి దీపావళి శుభాకాంక్షలు

హిందూ స్కూల్


రామిరెడ్డి పేట, నరసరావు పేట, గుంటూరు జిల్లా

ఫోన్: 23509

* గత సం. 7వ తరగతి మరియు 10వ తరగతులలో 100% ఫలితాలు సాధించిన సంస్థ
* L.K.G. నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియాలలో విద్యాబోధన.
* నూతన పద్ధతిలో ఆడియోవిజన్ ద్వారా విద్యాబోధన
* ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థినీవిద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ వసతి.

డైరెక్టర్

JAYALAKSHMI




వెల్తీ ఫిషర్ అనే అమెరికన్ వనిత మన భారతదేశంలో నిరక్షరాస్యతను తొలగించాలని కంకణం కట్టుకుని తను వెళ్ళే జీపులోనే లైబ్రరీని ఏర్పాటుచేసి పల్లె పల్లె తిరిగింది. దాదాపు 15 సంవత్సరాలకుపైగా మన దేశంలో నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి చేసింది. 1953 సంవత్సరంలోనే ఆమె ఆధ్వర్యంలో ఆమె కృషి ఎట్టిదో గ్రహించవచ్చు. 73 ఏళ్ళ పండు వయసులో అక్షరాస్యతా పథకాన్ని చేపట్టిన ప్రపంచ తొలి మహిళగా ఆమెను పేర్కొనవచ్చు. గాంధీజీ ఆమెతో ఇలా అన్నారు. "నీవు గనక ఇండియా వస్తే గ్రామాలకెళ్ళి సహాయం చెయ్యి". భర్త మరణం తర్వాత 1952లో ఆమె మన దేశానికొచ్చి ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంది. 50 పుస్తకాలు, పలకలు, బలపాలు, బ్లాక్ బోర్డు, కిరోసిన్ దీపాలు, ఒకటవ తరగతి పాఠ్య పుస్తకాలు చిన్న పెట్టెల్లో పెట్టుకుని ఆమె ఆమెతోపాటు 43 మంది అలహాబాద్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్లు సైకిళ్ళపై గ్రామాలకెళ్ళి బోధించేవారు. మొదట ఆమెను అందరూ అనుమానంగా చూసేవారు. పక్కాని హిందీ మాట్లాడే వారిలో తనపై నమ్మకాన్ని పెంచి 14 నుంచి 45 సంవత్సరాల స్త్రీ పురుషులకు తమ పేరు చదవటం వ్రాయటం నేర్పితే వారెంతో మురిసిపోయారు. వారానికి 150 గ్రామాలలో ఉపాధ్యాయులు, సేవర్లు, సంచార గ్రంథాలయాల ద్వారా ఆమె అక్షరాస్యతా పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రచారం చేసింది.

— అచ్యుతుని రాజ్యశ్రీ

నాకు మిగిలేది అసంతృప్తి." దాని కనుకొలకుల్లో గూడు కట్టుకున్న గుబులు నా గుండెల్ని పిండుతోంది. దాన్ని ఓదార్చడానికి నాకు మాటలు లేవు. "నా బ్రతుకిలా దారి తప్పడానికి, పతనం కావడానికీ కారణమేమిటో తెలుసునా? నా బలహీనత అనుకుంటారు అందరూ. నువ్వూ అలాగే అనుకుంటున్నావు కదూ?"

ఎదుటి వ్యక్తి గురించి మనం నిజమనుకొనేది ఎదుటి వ్యక్తే చెబుతుంటే ఏమనగలం? "నిజమని నమ్ముతున్నావా?" అని అడిగితే సమాధానమేమిటి? మా మధ్య మౌనపు గోడల్ని పడగొడుతూ చెప్ప సాగింది. "నా జీవితంలో మొదటి తప్పటడుగు ఎక్కడ వేశానో తెలుసా! నీ మాట వినకపోవడంతో 'మొగవాడ్నంత త్వరగా నమ్మొద్దే" అని చెప్పావు. నీ మాట లెక్క చెయలేదు. మా కుటుంబ పరిస్థితులు –వాళ్ళు ఆ దరిద్రంలో నాకు పెళ్ళి చేస్తారనే ఆశలేదు. నా దారి నేను చూసికొని వాళ్ళ బరువు తగ్గిద్దామనుకున్నాను. అనుభవం లేని ఆవేశం మూన్నాళ్ళ ముచ్చటయింది. అది నీకు తెలిసిన కదే. ఆ కథే జరిగుండక పోతే నా కథింకోలా జరిగేదేమో!

ఇంట్లో కూర్చుంటే ఇల్లు గడవదని నా చేత ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టించాడు నాన్న. ఇంటర్వ్యూ బాగానే చేశాననుకున్నాను. ఏ విధంగా నైనా లంచం పెట్టయినా నాకా ఉద్యోగం సంపాదించాలి. లేకపోతే ఇల్లు గడవదని పిచ్చి కుక్కలా తిరిగాడు మా నాన్న.

ఆ రోజు రాత్రి పది గంటలకి ఇంటి కొచ్చాడు నాన్న. ఆయన మొఖంలో మార్పు కనపడింది నాకు. నా వంక చూసిన వాడు ఎందుకో తల తిప్పేసుకున్నారు. కృష్ణతో నేను వెళ్ళి పోయినప్పటి నుంచీ నాతో మాట్లాడటమే మానేశాడు. తిరిగి ఆ రోజేనాతో మాట్లాడటం.

"ఏమిటన్నట్లు ఆయన మొఖంలోకి చూశాను. "లంచం ఇవ్వక్కర లేకుండానే ఉద్యోగం దొరికేట్టు ఉంది" అన్నాడు. నేను మౌనంగా ఉన్నాను. "ఆ ఆఫీసరు గార్కి ఆడవాళ్ళంటే అభిమానం. మనం వెళ్ళి మన మంచీ చెడ్డ చెప్తుకుంటే దయ తలుస్తాడు" నాకు అర్థం కాలేదు. మౌనంగా తల ఊపాను. 'స్నానం చేసి మొన్న ఇంటర్వ్యూకి కొన్న కొత్త చీర కట్టుకో. నే వెళ్ళి రిక్షా తీసుకొస్తాను' "అర్ధరాత్రి ఆడపిల్ల నెక్కడికి తీసుకెళతారు?" అంది అమ్మ. "నోరు ముయ్యి. అడ్డమైన గాడిదల్తో లేచి పోయి కడుపు దించుకుంటే లేదు గానీ. గంట సేపట్లో అరిగి పోతుందా నీ కూతురు?" అమ్మ బిత్తర పోయింది.

నేను స్టన్నయి పోయాను. ఏమిటిది? నాన్న చెప్పేది నిజమేనా? నాకు ఉద్యోగం కోసం నన్ను... ఛీ...ఛీ – ఎంత నీచం. వెంటనే నూతిలో దూకి చచ్చిపోదామనుకున్నాను. మా అమ్మ నన్ను కౌగిలించుకొని ఏడ్చింది. అమ్మను తల్చుకుంటే మరీ దుఃఖమొచ్చింది. అమ్మ పైట చెంగు దుప్పటిలా కప్పుకుని తమ్ముడు 'అమ్మా చలేస్తుందే' అంటూ లేచి పోయాడు. బట్టలు లేనివాడి శరీరం చలికి వణికి పోతూంది. పదమూడేళ్ళ చెల్లెలి పొంగుకొస్తున్న యవ్వనాన్ని చిరుగుల జాకెట్టు కప్పలేక పోతోంది. పుస్తకాలు లేవని ఏడ్చి ఏడ్చి నిద్ర పోయిన తమ్ముడి ముఖంలో కన్నీటి చారలు ఆరలేదు. నాన్న వచ్చారు. రిక్షా వచ్చింది. నేను లేచి నూతి దగ్గరకు వెళ్లాను. ఎక్కడో పాము నోట్లో పడ్డ కప్ప అరుస్తూంది. భగవంతుడా నన్ను రక్షించు అని దీనంగా వేడుకొంటూంది. ఈ లోకంలో ప్రతి జీవి తనకోసం తాను బ్రతకాలనుకొంటుంది. కాని ఇతరుల కోసం బలయి పోతోంది. నా జీవిత పథం తప్పాను. తిరిగి రావడానికి దారి లేదు. ఇది వెనుక నుంచి మూసుకు పోతున్న దారి. ముందేమైనా మంచి దారి దొరుకుతుందేమోనన్న ఆశా – ఆగిపోయింది. పిచ్చి దానిలా దాని మొఖంలోకి చూస్తూ ఉండిపోయాను. దాని జీవితం ఇలా మారడానికి కారణం అదే గ్రహించ లేదు. దాని జీవితాన్ని నాశనం చేసింది మగవాళ్ళు. మొదటి దెబ్బ తీసింది ప్రియుడు. ఆ దెబ్బని మనం క్షమించవచ్చా! అది యవ్వనపు తప్ప క్రింద తోసేయవచ్చా!

దాని హృదయానికి తగిలిన రెండో దెబ్బ చాలా ప్రమాదకరమయింది. ఎవరూ క్షమించకూడనిది. తప్పు చేస్తే కడుపులో పెట్టుకోవలసిన తండ్రే కసాయి వాడిలా డబ్బుకోసం కూతుర్ని... ఛీ – ఛీ... ఈ మగవాళ్లకు నీతిలేదు. దాన్నే కాదు. నన్ను చూస్తే నాకే అసహ్యం వేసింది. అసలు ఇక్కడికి నేనెందుకు వచ్చాను? నా భర్త ప్రమోషన్ కోసం అడగటానికి. నా భర్త తీసుకొస్తే వచ్చాను. అంటే నా భర్త చేతిలో నేనొక పనిముట్టు నయ్యాను. దాని తండ్రి దాన్ని ఎలా ఉపయోగించుకున్నాడో – నా భర్త నన్నలా ఒక పని ముట్టులా ఉపయోగించుకున్నాడు.

సమయానికి మంత్రిగారు రావడంతో నేను శలవు తీసుకొని ఇంటికొచ్చేసాను రిక్షా కట్టించుకొని. ఇంటి కొచ్చేసరికి ఫోను మ్రోగుతూంది.

"హలో" రిసీవరు ఎత్తాను.

"హలో! నేను సుశీ – నేను సరళను మాట్లాడుతున్నాను. ఏమిటీ? ఏమిటి నువ్వు వచ్చిన పని చెప్పకుండానే వెళ్ళి పోయావు. ఏమిటి?

"ఏమిటో నీకు తెలియదా?" అంది నవ్వి. "నేను అక్కడికి రావడం ఏ ఉద్దేశ్యంతో వచ్చినా నేను నీ జీవితం చూసి నేర్చుకొన్న పాఠమొక్కటే. మగవాళ్ళ స్వార్థం కోసం మనం పనిముట్లం కావడం కూడదు. మనం బానిసలం కారాదు. మనకు మనమే సంకెళ్ళు తగిలించుకోరాదు."

"పిచ్చిదానా! నువ్వింకా ప్రపంచాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేదు. మగవాళ్లయినా, ఆడవాళ్ళయినా జీవితానికి, ఆ జీవితాన్ని నడిపించే డబ్బుకీ బానిసలు. అవి 'ఈ వ్యవస్థ సృష్టించిన బంగారు సంకెళ్ళు"

"నేను ఆ సంకెళ్ళను తెంచుకోవాలనుకుంటున్నాను? "విష్ యూ బెస్టాఫ్ లక్"

ఎదురుగా అప్పలస్వామి ఇంటి వైపు చూశాను. అతనో హీరోలా, ఆ తల్లీ బిడ్డలు స్త్రీ జాతిలో పుట్టిన రత్న మాణిక్యాల్లా కనిపించారు.

"హేట్సాఫ్ టూ అప్పలస్వామి" అనుకున్నాను.